సంపుటి :02 సంచిక :92 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 22, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 26

గరిష్ఠం : 32

## ధాన్యం కొనుగోలు సమస్యలకు టోల్ ఫ్రీ

18004253424కు కాల్ చేయండి

కలెక్టర్ డాక్టర్ సత్యశారద



02

## 30 మంది ఏఎస్పీల బదిలీ

వరంగల్‌కు బి కిషన్, ప్రభాకర్ రావు, భూపాలపల్లికి నరేష్ కుమార్


02



## ప్రత్యేక దృష్టి పెట్టాలి



- కాళేశ్వరంలో ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సమీక్ష
- ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ
- పుష్కర స్నానం ఆచరించిన ఈటెల



- దశలవారీగా నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్లాన్
- తొలి విడత పరకాల నుంచి గూనిపర్తి గ్రామం వరకు ఫోర్ లేన్
- 14 కిమీ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు
- కాల పరిమితి మూడేళ్లు.. ఇటీవల ప్రారంభమైన పనులు
- రూ. 10 కోట్లతో కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం

03

# రూ.65 కోట్లతో ఫోర్ లేన్

పరకాల-ఎర్రగట్టుగుట్ట రోడ్డు విస్తరణకు నిర్ణయం

హనుమకొండ జిల్లాలో పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డును విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా తొలి విడత 14 కిలోమీటర్ల ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.65 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పరకాల-ఎర్రగట్టుగుట్ట రోడ్డులో పరకాల నుంచి కమలాపురం మండలంలోని గూనిపర్తి గ్రామం వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టింది. రహదారులు, భవనం(ఆర్అండ్ బీ)ల శాఖ పర్యవేక్షణలో ఇటీవల పరకాల- గూనిపర్తి మధ్య ఈ నాలుగు వరసల రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మూడేళ్లలో ఈ 14 కిలోమీటర్లు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది.

- అక్షరదర్బార్, హనుమకొండ

## సరస్వతి పుష్కరాలకు వెళ్తొస్తూ.. ఘోర ప్రమాదం

ఎదురెదురుగా ఢీకొన్న కారు, ఆటో

ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

03





మృతుల (ఫైల్)

## దారుణ హత్య

- ఇచ్చిన అప్పు తిరిగి అడిగినందుకు వ్యక్తి మర్మంగాలు కోసిన అనుమానితులు?
- మృతదేహాన్ని బావిలో పడేసి పరారీ
- గుండెంగలో ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి
- అనుమానితుడి ఇంటిని ముట్టడించిన బంధువులు
- గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి..
- పోలీసుల అదుపులోకి అనుమానితుడు



03



## దేశ ప్రగతికి ప్రతీకలు అధునాతన రైల్వేస్టేషన్లు



03

దేశ పురోగతికి ప్రతీకలు అధునాతన రైల్వేస్టేషన్లని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాజస్థాన్ పర్యటనలో భాగంగా గురువారం అక్కడి దేశ్‌నోక్ రైల్వేస్టేషన్ నుంచి తెలంగాణలోని వరంగల్ రైల్వేస్టేషన్, మరో రెండింటితో పాటు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఆధునీకరించిన 103 అమృత్ రైల్వే స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. భారత్‌లో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. 11 ఏళ్ల నుంచి అవిశ్రాంతంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. -అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

- మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
- రైల్వే నెట్‌వర్క్ విస్తరణే లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోదీ
- వర్చువల్‌గా వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు

## వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ నగరంలో నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకోసం ఏర్పడ్డ అడ్ హక్ కమిటీ సభ్యులు గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారితో సమావేశమయ్యారు. వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయటానికి పూనుకున్నామని, మాకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అన్ని విషయాలను సావధానంగా చర్చించారు. నూతన క్లబ్ కు ఏ రకమైన సహకారం అందించాలో తెలియజేయాలని అడ్ హక్ కమిటీ బాధ్యులను కోరగా, అందరు బాధ్యులతో చర్చించి మళ్లీ తెలియపరుస్తామని అన్నారు. వరంగల్ అడ్ హక్ బాధ్యులు తమ అభిప్రాయాలను తెలియజేసిన తర్వాత తాము యూనియన్ల నేతలు, తమ కమిటీతో చర్చించిన అనంతరం తుదినిర్ణయాన్ని ప్రకటిస్తామని అధ్యక్షుడు వేముల నాగరాజు వారికి తెలియజేశారు. సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, అడ్ హక్ కమిటీ ప్రతినిధులు సంగోజు రవి, కోరుకొప్పుల నరెందర్, మట్ట దుర్గాప్రసాద్, జన్ను స్వామి, జక్కుల విజయ్ కుమార్, వలిశెట్టి సుధాకర్, బాలవారి విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



అక్షరదర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో మూడవ డివిజన్ లోని పైడిపల్లి శ్రీ రాఘవేంద్రనగర్ లో గురువారం వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకగా జరిగింది. వేద పండితులచే కాలనీ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న వితరణ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి భజన కార్యక్రమం జరిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాష్ రావు దంపతులు, కాలనీ పెద్దలు శాతరాజు నర్సింగరావు, మామిడిపల్లి చిరంజీవి, రాయబారపు రాముడు, చాతరాజ్ సంపత్, ఆంజనేయులు, పాపిరెడ్డి, వెంకన్న, గణపతి రావు, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రగతికి ప్రతీకలు
# అధునాతన రైల్వేస్టేషన్లు

- మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
- రైల్వే నెట్‌వర్క్ విస్తరణే లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోదీ
- వర్చువల్‌గా వరంగల్ రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు




అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: దేశ పురోగతికి ప్రతీకలు అధునాతన రైల్వేస్టేషన్లని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాజస్థాన్ పర్యటనలో భాగంగా గురువారం అక్కడి దేశ్‌నోక్ రైల్వేస్టేషన్ నుంచి తెలంగాణలోని వరంగల్ రైల్వేస్టేషన్, మరో రెండింటితో పాటు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఆధునీకరించిన 103 అమృత్ రైల్వే స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. భారత్‌లో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. 11 ఏళ్ల నుంచి అవిశ్రాంతంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనిలో భాగంగానే భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు. దేశ పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు' అంటూ కొనియాడారు. ప్రధాని ఒక్కరోజే తెలంగాణలో మూడు, ఏపీలో ఒక, యూపీలో 19, గుజరాత్ 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 రైల్వేస్టేషన్లను ప్రారంభించారు. ప్రధాని మోదీ వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఉన్నారు.

**- వరంగల్ రైల్వే స్టేషన్ లో..**

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వేస్టేషన్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించిన దృష్ట్యా ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి శ్రీనివాసరాజు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్వినిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, రైల్వే ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దసరాకు కొమురవెల్లి రైలేస్టేషన్..

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

వచ్చే దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని ఆధునీకరించిన బేగంపేట రైల్వేస్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని మోదీ ఒక్కరోజే తెలంగాణ పరిధిలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభించారని తెలిపారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో కేంద్రం రూ.80 వేల కోట్ల అంచనాతో అభివృద్ధి పనులు చేపడతుందనానరు. అందుకు సంబంధించిన ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. త్వరలో యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ
- కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ప్రారంభం




అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మల గీతాంబా పిలుపునిచ్చారు. గురువారం న్యాయమూర్తి వరంగల్ లోని దయానంద్ కాలనీ, శాయంపేటలోని పోతన గ్రంథాలయాలలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య, ఇద్దరు వ్యక్తుల మధ్య గాని వచ్చే వివిధ రకాల తగాదాలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయ రంగానికి సంబంధించిన సంస్థలు కాకుండా కమ్యూనిటీ మీడియేటర్లతో వివాదాలను పరిష్కరించడానికి గల కారణాన్ని న్యాయమూర్తి వివరించారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో న్యాయమూర్తులు ఉండరు కాబట్టి అక్కడ ఒకవేళ వివాదం పరిష్కారం కానట్లయితే తిరిగి వివాదం కోర్టుకి వచ్చినప్పుడు కమ్యూనిటీ మీడియేటర్ల ముందు వ్యక్తులు మాట్లాడిన అంశాలు కోర్టుకు తెలియదు కాబట్టి నిష్పాక్షపాత తీర్పు వెలువరించటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వివాదంలో ఉన్న వ్యక్తులు కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థలను నిర్భయంగా వినియోగించుకోవచ్చని నిర్మల గీతాంబ అన్నారు. ఈ మీడియేషన్ విధానంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఆయా కమ్యూనిటీలకు సంబంధించిన పెద్దవారై ఉంటారు కాబట్టి వారి అనుభవంతో వివాదాలను పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ విధంగా కమ్యూనిటీ మీడియేషన్ లో పరిష్కారమైన వివాదాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు జారీ చేయిస్తామన్నారు. ఈ అవార్డుకి అప్పీలు ఉండదని, ఇది అంతిమమైన తీర్పు అని అన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ లో వివాదాన్ని తీసుకురావడానికి, పరిష్కరించుకోవటానికి కానీ ఎటువంటి ఖర్చు ఉండదని, అచ్చటి సేవలు అన్ని ఉచితమేనని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరుపక్షాల వారితో సుహృద్భావ వాతావరణంలో మాట్లాడి వారి అంగీకారంతోనే రాజీకి ప్రయత్నిస్తారని అన్నారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అందించిన మధ్యవర్తులను కోర్టులలో సాక్షానికి పిలవరాదని, మధ్యవర్తిత్వానికి సంబంధించిన అంశాలు గుప్తంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం సాయికుమార్, ఆయా ప్రాంతాల కమ్యూనిటీ మీడియేటర్లు వడ్నాల నరేందర్, ధర్మపురి రాజగోవిందు, మార్గం యెల్లయ్య, మంతెన సునీత పాల్గొన్నారు.

## కాల్చి చంపటం దుర్మార్గం

నంబాల ఎన్ కౌంటర్ పై బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు



అక్షరదర్బార్, వరంగల్: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మారణహోమాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. చత్తీస్ గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్ అడవులలో సాయుధ పోలీస్ ధళాలు ఎన్ కౌంటర్ పేరుతో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సహా 27మందిని అత్యంత క్రూరంగా కాల్చి చంపడం దుర్మార్గంగా ఉందన్నారు. కేశవరావు వరంగల్ ఆర్ఇసిలో ఎంటెక్ చదువుతున్న రోజుల్లో విప్లవ సిద్ధాంతాల వైపు ఆకర్షితుడై అజ్ఞాతంలోకి వెళ్లి సుదీర్ఘకాలం పాటు నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. శాంతి చర్చలకుసిద్ధమని మావోయిస్టు పార్టీ ప్రకటించినా, అనేక రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు కేంద్ర ప్రభుత్వంకు ఆపరేషన్ కగార్ ఆపి శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసినా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లే ఉందన్నారు. 2026 మార్చ్ 31 వరకు నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి ప్రకటించడం నిరంకుశ ఫాసిస్ట్ విధానాన్ని తెలియచేస్తున్నదన్నారు. ఏ సమస్యకైనా పరిష్కార మార్గం చర్చలేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నారాయణపూర్ ఎన్ కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## 30 మంది ఏఎస్పీల బదిలీ

**వరంగల్ కు బి కిషన్, ప్రభాకర్ రావు, భూపాలపల్లికి నరేష్ కుమార్**

అక్షర దర్బార్, వరంగల్: రాష్ట్రంలో అదనపు ఎస్పీలను 30 మందిని బదిలీ చేస్తూ హోంశాఖ గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్ బదిలీ అయ్యారు. ఆయన వరంగల్ ఆపరేషన్స్ అండ్ క్రైమ్స్ అడిషనల్ ఎస్పీగా నియమితులయ్యారు. బోనాల కిషన్ స్థానంలో ఖమ్మం అడిషనల్ డీసీపీగా పనిచేసిన ఏ నరేష్ కుమార్ భూపాలపల్లి అదనపు ఎస్పీగా నియామకం అయ్యారు. కొమురంభీం ఆసిఫాబాద్ అడిషనల్ ఎస్పీగా పని చేసిన ఆర్ ప్రభాకర్ రావు వరంగల్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీగా నియమితులయ్యారు.

## ధాన్యం కొనుగోలు సమస్యలకు టోల్ ఫ్రీ

18004253424కు కాల్ చేయండి

కలెక్టర్ డాక్టర్ సత్యశారద




అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ 18004253424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సీపీని కలిసిన ఏసీపీ

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు హన్మకొండ డివిజన్ నూతన ఏసీపీగా నరసింహారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్ఛాలను అందజేశారు. 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన నరసింహారావు గతంలో హన్మకొండ, జనగామ, నర్సంపేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు.





## ప్రత్యేక దృష్టి పెట్టాలి

- కాళేశ్వరంలో ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సమీక్ష
- ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ
- పుష్కర స్నానం ఆచరించిన ఈటెల

అక్షరదర్బార్, కాళేశ్వరం: సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. 8 రోజుల పాటు వైభవంగా కొనసాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రోజుల పాటు మరింత విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, గత 7 రోజుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అభినందించారు. వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత, వైద్యం, రవాణా, తాగునీటి, పారిశుధ్యం, వర్షాల వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైన చోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పుష్కరాల్లో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి అధికారులతో కలిసి కాళేశ్వరంలో భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

**- పుష్కర స్నానం ఆచరించిన ఈటెల**

మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం కాళేశ్వరం సందర్శించారు. పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట పలువురు బీజేపీ నేతలు ఉన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించి ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



# రూ.65 కోట్లతో ఫోర్ లేన్

- పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డు విస్తరణకు నిర్ణయం
- దశలవారీగా నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్లాన్
- తొలి విడత పరకాల నుంచి గూనిపర్తి గ్రామం వరకు ఫోర్ లేన్
- 14 కిమీ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు
- కాల పరిమితి మూడేళ్లు.. ఇటీవల ప్రారంభమైన పనులు
- రూ.10 కోట్లతో కంతాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం





అక్షరదర్బార్, హనుమకొండ

హనుమకొండ జిల్లాలో పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డును విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా తొలి విడత 14 కిలోమీటర్ల ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.65 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డులో పరకాల నుంచి కమలాపురం మండలంలోని గూనిపర్తి గ్రామం వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టింది. రహదారులు, భవనం(ఆర్అండ్ బీ)ల శాఖ పర్యవేక్షణలో ఇటీవల పరకాల- గూనిపర్తి మధ్య ఈ నాలుగు వరసల రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మూడేళ్లలో ఈ 14 కిలోమీటర్లు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది.

**ఫోర్ లేన్ ఇలా**

పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డు నిడివి 27 కిలోమీటర్లు. ప్రస్తుతం ఇది డబుల్ రోడ్డు అంటే కేవలం 7 మీటర్ల వెడల్పుతో మాత్రమే బీటీ రోడ్డు ఉంది. అయితే వాహనాల రాకపోకలు పెరిగిన దృష్ట్యా ఈ 27 కిలోమీటర్ల రోడ్డును విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో విడుతలవారీగా ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణం కోసం ప్లాన్ చేసింది. మొదటి విడత 14 కిమీ అంటే పరకాల బస్ స్టేషన్ సెంటర్ నుంచి గూనిపర్తి గ్రామం వరకు నాలుగు వరుసల రహదారి నిర్మించేందుకు కొద్ది నెలల క్రితం రూ.65 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు చేపట్టేందుకు ఆర్అండ్ బీ శాఖ ఇటీవల టెండర్ ప్రక్రియ నిర్వహించింది. టెండర్ పొందిన గుత్తేదారు మూడేళ్ల కాల పరిమితిలో పూర్తి చేయడానికి అగ్రిమెంట్ చేసుకుని ఈ నెల మొదటి వారంలో పనులను ప్రారంభించారు. పరకాల నుంచి గూనిపర్తి గ్రామం వైపు రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు కొద్దిరోజుల నుంచి చురుగ్గా సాగుతున్నాయి. విస్తరణకు అడ్డుగా ఉన్న చెట్లు, విద్యుత్తు స్తంభాల తొలగింపునకు కసరత్తు నడుస్తుంది. రూ.65 కోట్లతో 14 కిమీ.. మధ్యలో మీటర్ నర వెడల్పుతో డివైడర్, దీనికి ఇరువైపులా 7.25 మీటర్ల వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం ఉన్న పరకాల- హుజురాబాద్ రోడ్డు మాదిరిగా ఇది అభివృద్ధి చెందనుంది. రెండో విడత గూనిపర్తి నుంచి ఎర్రగట్టుగుట్ట వరకు మిగిలిన రోడ్డు నాలుగు వరుసలుగా నిర్మించేందుకు ప్రభుత్వం త్వరలో నిధులు మంజూరు చేసి పనులు చేపట్టే అవకాశం ఉంది.

**వంతెన నిర్మాణం**

పరకాల- ఎర్రగట్టుగుట్ట రోడ్డులో నడికూడ మండలం కంతాత్మకూర్ గ్రామం వద్ద గల వాగుపై రూ.10 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులు మొదలైన పరకాల- గూనిపర్తి మధ్యలోనే కంతాత్మకూర్ వాగు ఉండటం గమనార్హం. ఫోర్ లేన్ నిర్మాణానికి రూ.65 కోట్లు మంజూరు చేయడానికి ముందే గత సంవత్సరం రూ.10 కోట్లు కేటాయించి ప్రభుత్వం కంతాత్మకూర్ వాగుపై ఫోర్ లేన్ తో సుమారు 130 మీటర్ల పొడవు (అప్రోచ్ రోడ్లను కలిపితే 400 మీటర్లు) బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

## సరస్వతి పుష్కరాలకు వెళ్లొస్తూ..
# ఘోర ప్రమాదం

**ఎదురెదురుగా ఢీకొన్న కారు, ఆటో**

*** ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం**

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఆచరించానికి వెళ్తున్న భక్తులు, ఆచరించి వస్తున్న భక్తులకు అనుకోని ప్రమాదం వారి కుటుంబాల్లో విషాదం నింపింది. ఈ సంఘటన గురువారం కాటారం టూ భూపాలపల్లి జాతీయ రహదారి మధ్యలో జరగ్గా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఇక పూర్తి వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వరికోలుపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం సరస్వతి పుష్కర స్నానం కోసం ఆటో లో కాళేశ్వరం వెళ్తున్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన మరో కుటుంబం కారులో కాళేశ్వరం పుష్కర స్నానం ఆచరించి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో కాటారం మండలం లోని మేడిపల్లి, భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ మధ్యలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి.కాగా ఈ ఘటనలో ఆటో లో ప్రయాణిస్తున్న పది మంది వ్యక్తుల్లో రజిత(32), విష్ణు(20)లు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సు లో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.



# దారుణ హత్య

- ఇచ్చిన అప్పు తిరిగి అడిగినందుకు వ్యక్తి మర్మంగాలు కోసిన అనుమానితులు?
- మృతదేహాన్ని బావిలో పడేసి పరారీ
- గుండెంగలో ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి
- అనుమానితుడి ఇంటిని మట్టడించిన బంధువులు
- గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి..
- పోలీసుల అదుపులోకి అనుమానితుడు







అక్షరదర్బార్, గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగలో దారుణం చోటుచేసుకుంది. ఇచ్చిన అప్పును అడిగినందుకు వ్యక్తి కను గుడ్లు, మర్మాంగాలు కోసి మృతదేహాన్ని బావిలో పడేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వివరాల ప్రకారం.. గూడూరు మండలంలోని గుండెంగ గ్రామ శివారు తేజావత్ పంతుల్య తండాకు చెందిన తేజావతు భద్రు (40) అదే గ్రామానికి చెందిన తేజావతు వీరేందర్ కు రూ.50 వేలు అప్పుగా ఇచ్చాడు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని ఎప్పటినుంచో వీరేందర్ ను అడుగుతున్నాడు. వీరేందర్ ఇంకొందరికి అప్పులు కట్టాల్సి ఉండగా.. అప్పుకు బదులుగా తన భూమిని రాసిస్తున్నాడు. తనకు కూడా అందరి లాగే కొంత భూమిని అప్పగిస్తే సరిపోతుందని వీరేందర్ ను భద్రు ప్రశ్నించాడు. కానీ అలా చేయలేదు. దీంతో విసిగిపోయిన భద్రు.. వీరేందర్ కు చెందిన కొంత భూమిని ఆక్రమించుకొని గెట్టు ఏర్పాటు చేసుకున్నాడు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన పెద్దలు తేజావత్ కిషన్, బాదావత్ ఈర్య, తేజావత్ శ్రీకాంత్ మాట్లాడుదామని భద్రుని గుండెంగ- నెక్కొండ రహదారిలోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో పిలిపించారు. ద్విచక్ర వాహనంపై మంగళవారం మధ్యాహ్నం వెళ్లిన భద్రు వారితో కూర్చొని మాట్లాడాడు. అప్పట్నుంచి భద్రు తిరిగి ఇంటికి రాలేదు. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళన చెందిన భార్య నీలా బుధవారం గూడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అనుమానితులుగా తేజావతు వీరేందర్, తేజావత్ కిషన్, బాదావతు ఈర్య, తేజావత్ శ్రీకాంత్ పేర్లను ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గురువారం కెనాల్ సమీపంలోని బావిలో అనుమానాస్పదంగా మృతదేహం కన్పించింది. ద్విచక్ర వాహనం మరో బావిలో పడి ఉంది. మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా దారుణ హత్యకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. కన్ను గుడ్లు పీకేసినట్లు, మర్మంగాలు కోసినట్లుగా గాయాలున్నాయి. సంఘటన జరిగిన ప్రదేశం చెన్నారావుపేట మండల పరిధిలో ఉండడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి..**

మాట్లాడేందుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమై శవంగా కన్పించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కోపొద్రుక్తులై కిషన్ ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తన భర్తను హత్య చేశారంటూ మృతుడి భార్య నీలా ఆరోపిస్తున్నది. విషయం తెలుసుకున్న నెక్కొండ, చెన్నారావుపేట మండలాల పోలీసులు, మహబూబాబాద్ టౌన్ సీఐతో పాటు గూడూరు సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై గిరిధర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉండగా అనుమానితుడిగా ఉన్న వీరేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలి : ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ : సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. గురువారం ఇందుకు సంబంధించి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని , ఓవర్టేక్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ కోరారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే వాహనదారుల కోసం ఇప్పటికే వన్ వే విధానం అమలుచేస్తున్నామని, భక్తులు వన్ వే కు సహకరించాలని ఎస్పీ కోరారు. పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ ఇంటికి చేరుకోవాలనేదే పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ వెల్లడించారు.

## ఈటలకు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



అక్షర దర్బార్, పరకాల : అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41రూ .కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్న సందర్భంగా వరంగల్ లో బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరీ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని గురువారం రోజు పరకాల మీదుగా సరస్వతీ పుష్కరాలకు కాళేశ్వరం వెళుతున్న నేపథ్యంలో పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద వారికి ఘనంగా స్వాగత తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, పరకాల రూరల్ మండలం అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, ఎర్రం రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, చిర్ర సారంగపాణి, భాసాది సోమరాజు, ముత్యాల దేవేందర్, కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, ధర్నా సునీల్, కందుకూరి గిరిప్రసాద్, గాజుల రంజిత్, సారంగా నరేష్, పల్లెబోయిన భద్రయ్య, చంద్రిక అశోక్, సంగీత, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీసుల చర్యలు బేష్

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : వర్షం కారణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు చేపట్టిన చర్యలు భేష్ అని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఎస్పీ కిరణ్ ఖరే ను అభినందించారు. గురువారం కాళేశ్వరం వచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ వర్షం వల్ల పుష్కర స్నానాల కు వచ్చే భక్తులకు ఇబ్బంది రాకుండా చేసిన ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం కాళేశ్వరంలో కురిసిన అకాల భారీ వర్షం కారణంగా రహదారులు బురదమయమై, సరస్వతీ పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ సౌకర్యాలలో తాత్కాలిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ కు ఇబ్బంది రాకుండా పరిస్థితిని సమీక్షించి, బురద మయమైన ప్రాంతాలలో వాహనాల రవాణాకు ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అభినందించారు. తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతీ ఘాట్ వరకు మరియు దేవాలయ పరిసరాల వరకు భక్తులకు ఉచిత షటిల్ బస్ సేవలను పునరుద్ధరించి, భక్తులకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భక్తుల సౌకర్యం కోసం తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భక్తులు ఉచిత రవాణా సేవలను సద్వినియోగం చేసుకుని పుష్కరాలను శాంతియుతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### రూరల్ సీఐ సాయి రమణ

### దుగ్గొండిలో ఫర్టిలైజర్, సీడ్స్ షాపుల తనిఖీ



అక్షర దర్బార్, దుగ్గొండి : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ షాపుల యజమానులను హెచ్చరించారు. గురువారం దుగ్గొండి మండలంలోని పలు ఫర్టిలైజర్, సీడ్స్ షాపులను దుగ్గొండి సీఐ సాయి రమణ, నర్సంపేట ఏడిఏ దామోదర్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా షాపులలోని సీడ్స్, ఫర్టిలేజర్ దుకాణాలలోని స్టాకును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ రైతులకు విక్రయించిన సీడ్స్ కి, పర్టిలైజర్ కి రిసిప్ట్ అందజేయాలన్నారు. యజమానులు విత్తనాలైన, పత్తి గింజలు, మొక్కజొన్నలు, పెసర్లు, రైతులకు సంబంధించిన విత్తనాలు నకిలీవి అమ్మి రైతులను మోసం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ ఉమ్మడి తనిఖీలలో దుగ్గండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, నర్సంపేట ఏవో క్రిష కుమార్, దుగ్గొండి ఏవో కోరిక మాధవి, చెన్నారావుపేట్ ఏవో గోపాల్ రెడ్డి, దుగ్గొండి ఏఈఓ విజయంతి, దుగ్గొండి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, అక్షర దర్బార్ : ఇటీవల కురిసిన అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ లో పరిగణించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం కోరారు. ఈ మేరకు అయన హైదరాబాదులో రాష్ట్ర ఆహార , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , ఆ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, పాల్వాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రాళ్ల బండి శ్రీనివాస్ ను సన్మానించిన దేవస్థానం ఆలయ కమిటీ

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా మొగుళ్లపల్లి మండలం ముట్లపల్లి అభయాంజనేయ దేవస్థానంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అక్షర దర్బార్ భూపాలపల్లి క్రైమ్ రిపోర్టర్ రాళ్ల బండి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ భజ్జూరి వెంకట రాఘవులు, ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యం ను డాక్టర్ రఘుపతి రెడ్డి పెళ్లి రంజిత్ కిరణ్ ఇతర దాతలను ఆలయ కమిటీ నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి , డ్యాగా రమేశ్, సామల మాధవ రెడ్డి, అన్నారెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి పద్మ, వెంకట రెడ్డి ఆలయ అర్చకులు రంగన్నచార్యులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

అక్షర దర్బార్, పరకాల : మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోదించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం,నోటు బుక్స్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు విధ్యాభోదనలో నూతన మెలకువల పై స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, యం.ఆర్.పి లు బిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి తదితరులు శిక్షణ ఇచ్చారు.




## ఎస్సై నుంచి అడిషనల్ ఎస్పీగా..

### బోనాల కిషన్ ప్రస్థానం.

**భూపాలపల్లినుంచి వరంగల్ కు బదిలీ**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : భూపాలపల్లి ఎస్సైగా పనిచేసిన చోట నే రెండున్నర దశాబ్దాల తర్వాత, బోనాల కిషన్ అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కొద్ది నెలల లోనే వరంగల్ అదనపు క్రైమ్ ఎస్పీ గా బదిలీ అయ్యారు కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన బోనాల కిషన్ తొలిసారి పోలీస్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరి 1995 బ్యాచ్ ఎస్సైగా ఉద్యోగం సంపాదించారు పరకాల చిట్యాల, ములుగు,వంటి ప్రాంతాల్లో.నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సమర్థవంతమైన పనితీరుకు ప్రభుత్వం ఆక్సిలరీ ప్రోమోషన్ తో అనతి కాలంలోనే సీఐగా ప్రమోషన్ పొందారు శాంతి భద్రతల పరిరక్షణలో తనిఖీలలో ఎదురుపడిన నక్సల్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని జనజీవన స్రవంతిలో కలిపిన స్పెషలిస్టుగా ఆయన ఉన్నతాధికారుల అభిమానాన్ని చూరగొన్నారు. విధి నిర్వహణలోఎదురైన ఎన్నోసవాళ్లను వత్తిళ్లను లెక్కచేయని సమయస్ఫూర్తి అడిగా అధికారిగా పేరు గడిచి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగారు . ముఖ్యంగా చిట్యాల, ములుగు ప్రాంతంలో సీఐగా పనిచేసి విజయవంతమైన పాత్రపోషించారు.నాడుపేక్షణంలో ఏంజరుగుతుందో తెలియని ఉద్రిక్తపరిస్థితులున్న ములుగు మండలంలోని కొత్తూరు, సర్వాపురం,అంకన్నగూడెం, కన్నయ్యగూడెం, రామచంద్రాపురం వంటి నక్సల్స్ సంచార మారుమూల ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ములుగు సిఐగా సంచలనాలాధికారిగా ప్రత్యేక పాత్రపోషించారు.

**ఉద్యమ కాలంలోనూ కీలకమే**

2012 ముందు తెలంగాణ ఉద్యమకాలంలో ములుగు సీఐగా అల్లర్లకు తావులేకుండా విశేషమైన పాత్రపోషించారు. తెలంగాణ సాధనేధ్యేయంగా గలమెత్తి వారం రోజులు ములుగులో నిరసన దీక్షచేపట్టిన నాటి స్థానిక ఎమ్మెల్యే,నేటి మంత్రి సీతక్కను సైతం విధి నిర్వహణలో భాగంగా అరెస్టు చేశారు.అనంతరంకాలంలో 2019లో కాటారం డిఎస్పీగా మావోప్రభావిత సరిహద్దు భూపాలపల్లి జిల్లాలో దీర్ఘకాలం పని చేసే ఆయన ఉన్నత అధికారులతో ప్రశంస అందుకున్నారు.ఎక్కడపని చేసిన తన మార్కుచూపుకునే ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీసింగ్ కు నాడే ఆయన ద్వారాలు తెరిచారు.ఏస్థాయికి ఎదిగిన అనకువతో చేసే పని రాక్షసుడిగా నిరంతర శ్రామికుడుగా నిస్పక్షపాత అధికారిగా పేరు తెచ్చుకున్నాడు. ఏ సీపీగా వ ర ంగ ల్, నిజామాబాదులలో గత ఎన్నికల కాలంలో పనిచేసి అనుభవం నేర్పినపాఠంతో చాకచక్యంగా వ్యవహరించారు. 15 మార్చి 2001లో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన సందర్భంగా అప్పుడు ఆయన అక్కడ ఎస్సైగా,నాటి ములుగు సిఐ, నేటి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కిషన్ పోలీస్ స్టేషన్ నిర్మాణానంలో కీలకపాత్ర పోషించారు.

**వివాదరహిత అధికారి**

భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఉన్న ఆయన డాబు దర్పంలేకుండా,పనులకోసం వచ్చే సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంచూపే,ఎదిగే కొద్ది ఒదిగే తత్వంగల వివాదాతీత అధికారిగా ఆయనకు మంచి పేరున్నది.డిపార్ట్మెంట్ లో చేరినప్పటినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ కృషి,పట్టుదల, క్రమశిక్షణ,నిబద్ధత, శ్రమనేర్పిన పాటాలతోనే ఆయనిప్పుడు జిల్లానుశాసించే హోదాతో అడ్మిన్ ,అడిషనల్ గా రాణిస్తున్నారు.పనిచేసిన చోటల్లాకిందిస్థాయి సిబ్బంది, అధికారులు,నాయకులు, ప్రజా ప్రతినిధు లందరికీ గ్రామీణ ప్రాంత సమస్యల తక్షణ పరిష్కారంచూపుతూ అందరితో కడివిడిగా కలిసిపోయేవారు.అందుకే గతంలో ఆయాప్రాంతాల్లో ఆయనపని చేసిన చోటు నుంచి పెంచుకున్న మంచితనం, పరిచయాలు గల వారిప్పటికీ నిత్యం ఎందరో రోజు ఫోన్ చేస్తూనే ఉంటారు.గతంలో ఆయన లొంగిననక్సల్స్ కిచ్చిన కౌన్సిలింగ్ లతో అజ్ఞాతాన్నివీడి వారు ఆయుధాలతో జనజీవన స్రవంతిలో కలిసిన వారిప్పుడు ఎందరో కుటుంబాలతో సుఖవంతమైన జీవనం గడుపు తున్నారు.ఈస్థాయిలో ఉన్న ఆయన నిగర్విగా డ్యూటీ లక్ష్యంగా విరామమెరుగని అధికారిగా పేరున్న ఆయనలైఫ్ స్టైల్ నేడు డిపార్ట్మెంట్లో చేరే వారికి రోల్ మోడల్లని కూడా చెప్పవచ్చు. గురువారం 30 మంది అదనపు ఎస్పీల బదిలీల్లో భాగంగా బోనాల కిషన్ను భూపాలపల్లి నుండి వరంగల్ క్రైమ్ అదనపు ఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది.